







# ఎల్ఆర్ఎస్‌కు మరో అవకాశం..

మెదక్, మే 7 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూములను క్రమబద్ధీకరించేందుకు చేపట్టిన లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) ఫీజులో మరోసారి ప్రభుత్వం రాయితీ అవకాశం కల్పించింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులు లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం ఫీజు చెల్లింపులో 25 శాతం రైతు ప్రకటిస్తూ జీవో 131 జారీ చేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మధ్యతరగతి ప్లాట్ యజమానులకు భారీ ఊరట లభిస్తుందని భావిస్తున్నారు. జూలై 31వరకు రాయితీ గడువును వినియోగించుకొని ఫీజు చెల్లించి ప్రభుత్వం కల్పించిన గడువును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతోపాటు గ్రామపంచాయతీల పరిధిలో వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం ఆరేళ్లుగా కసరత్తు చేస్తూనే ఉంది. గత సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్ ఫీజులో 25 రాయితీ ఇచ్చింది. ఆ గడువు ముగిసిన తర్వాత మరో నెలరోజులపాటు పొడిగించారు. జిల్లాలో కొంతమంది దరఖాస్తులు ముందుకు వచ్చినా చిన్నచిన్న లోపాలతో దరఖాస్తులు పెండింగ్‌లో చూపడంతో నిరాశపడ్డారు. ప్రస్తుతం ప్రభుత్వం మరోసారి 25 రాయితీతో అవకాశం కల్పించడం ద్వారా షార్ట్‌ఫాల్‌ను సరిచేసుకొని క్రమబద్ధీకరించుకోవాలని సూచిస్తున్నారు.



## ఓటర్ల మ్యాపింగ్‌ప్రక్రియను వేగవంతం చేయాలి

**-రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ సి ఈ ఓ వాసం వెంకటేశ్వర్ రెడ్డి**

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :సంగారెడ్డి, మే 07:- భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న త్వరలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా, వేగవంతంగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ సి ఈ ఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎస్ ఐ ఆర్ నమోదు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ ఆర్ ఓ . రాజేందర్, ఏడు మంది ఏ ఈ ఆర్ ఓలు, బిఎల్‌వో సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

మిగతా 3లో...

## ప్రమాదాల నివారణకు మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించాలి

**- విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్‌లకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ : సంగారెడ్డి, మే 07:జిల్లాలో పరిశ్రమలలో సంభవించే ప్రమాదాలు, వరదలు, అటవీ అగ్నిప్రమాదాలు తదితర విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్‌ల నిర్వహణపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఎ) ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాలు, అటవీ అగ్నిప్రమాదాల నియంత్రణ, విపత్తుల సమయంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు...




మిగతా 3లో...

# రైతులకు పీఎం కుసుమ్ పథకం, డ్రోన్ స్ప్రేయర్లపై అవగాహన కార్యక్రమం



**రాయికోడ్ మే 7 (ప్రజా జ్యోతి):**
ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాయికోడ్ మండలంలోని రైతు వేదిక కార్యాలయంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మరియు వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన పీఎం కుసుమ్(ప్రధాన్ మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్) పథకం గురించి వివరించారు. ఈ పథకం ద్వారా రైతులకు సౌరశక్తి ఆధారిత వ్యవసాయ పంపుసెట్లు అందించబడతాయని తెలిపారు.రైతులకు తక్కువ ఖర్చుతో విద్యుత్ అందించడం, పునరుత్పాదక శక్తి వినియోగాన్ని ప్రోత్సహించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.సౌరశక్తితో నడిచే పంపుసెట్ల ద్వారా విద్యుత్ బిల్లుల భారం తగ్గించుకోవడంతో పాటు,అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించి రైతులు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. దీని వల్ల విద్యుత్ ఖర్చులు తగ్గడం,నిరంతర విద్యుత్ సరఫరా అందడం,డీజిల్ పంపుల వినియోగం తగ్గడం,పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు లభించడంవంటిప్రయోజనాలు ఉంటాయని వివరించారు.అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ మరియు డ్రోన్ స్ప్రేయర్ల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు.డ్రోన్ స్ప్రేయర్ల ద్వారా తక్కువ సమయంలో అధిక విస్తీర్ణంలో పిచికారీ చేయవచ్చుని, శ్రమ మరియు ఖర్చు తగ్గుతాయని,పంటలపై సమర్థవంతమైన మందుల పిచికారీ సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయికోడ్ డివిజన్ ఏ డి ఏ శ్రీ సత్యనారాయణ, ఎంఏఓ శ్రీమతి సారిక, విద్యుత్ శాఖ సిబ్బంది,రాయికోడ్ మండల ఏఈఓ లు మరియు రైతులు పాల్గొన్నారు.



# వేంటాపురంలో వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు

**- హాజరైన యువ నాయకులు చింత సాయినాథ్**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**
సదాశివపేట మండలం వేంటాపురం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామంలో వెలసిన శ్రీ పద్మావతి గోదా సమేత అద్భుత వేంకటేశ్వర స్వామివారి చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తజన సందోహం మధ్య కొనసాగుతున్నాయి.ఈ బ్రహ్మోత్సవాలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు, యువ నాయకులు చింత సాయినాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు సాయినాథ్ ని శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సాయినాథ్ తో పాటు 13వ వార్డు కౌన్సిలర్ ఎర్ర విశాలి నాగరాజ్ గౌడ్ స్థానిక ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాల నేపథ్యంలో వేంటాపురం గ్రామం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.

# ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ సీఈవో, జిల్లా కలెక్టర్





**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**
సంగారెడ్డి, మే 07:-జిల్లా కేంద్రంలోని పాత డీఆర్‌డీఏ కార్యాలయ ఆవరణలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి గురువారం పరిశీలించారు.సాధారణ తనిఖీల్లో భాగంగా ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు, గోడౌన్ నిర్వహణ, తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గోడౌన్ సీళ్లను తనిఖీ చేసి, అక్కడ ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, భద్రతా ప్రమాణాల అమలుపై వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# “రైతులపై రాజకీయం మానుకో

**-వారం రోజుల్లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు”**

**-రోయ్యపల్లిలో రైతు సంఘం నాయకుల హెచ్చరిక**

**-- ఎమ్మెల్యే జోక్యంతో అధికారుల హామీ**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి:**
రోయ్యపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు విషయంలో నెలకొన్న వివాదం రాజకీయ రంగు దాల్చడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో గురువారం రైతు సంఘం నాయకులు గ్రామంలోని కల్లాల్లో నిల్వ ఉంచిన వడ్ల కుప్పలను పరిశీలించి రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తూ రైతుల సమస్యలపై తప్పుడు ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు.“రైతులపై మొసలి కన్నీరు కారుస్తూ రాజకీయాలు చేయడం సరికాదు. మేమంతా రైతు కుటుంబాల నుంచే వచ్చిన వారమే. రైతుల కష్టాలు మాకు తెలుసు” అని రైతు సంఘం నాయకులు స్పష్టం చేశారు. గత సొసైటీ సభ్యులు వడ్ల కొనుగోలు కేంద్రం వద్దని లేఖ ఇచ్చారంటూ సర్పంచ్ చేసిన ఆరోపణలను వారు ఖండించారు. “అలాంటి లేఖ ఎక్కడైనా ఉంటే బయటపెట్టు.. దేనికైనా సిద్ధమే” అంటూ సవాల్ విసిరారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్నది సర్పంచ్ పార్టీనే కదా.. గ్రామ సర్పంచ్ కూడా నువ్వే కదా.. అయితే ఇప్పటివరకు కొనుగోలు కేంద్రం ఎందుకు తీసుకురాలేకపోయావని ప్రశ్నించారు. రైతుల సమస్యలను రాజకీయాలకు వాడుకుంటూ తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించినట్లు రైతు నాయకులు తెలిపారు. వారం రోజుల్లో రొయ్యపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.“రైతులు ఎవరూ అధైర్యపడొద్దు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ప్రతి రైతుకూ న్యాయం జరిగేలా చూస్తాం” అని రైతు సంఘం నాయకులు భరోసా ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని, అబద్ధాల రాజకీయాలకు ఇకనైనా ముగింపు పలకాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రొయ్యపల్లి, అక్వాంచగూడ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

**ఓటమి చెందిన అభ్యర్థులకు భరోసానిచ్చిన ఎమ్మెల్యే మాణిక్ రావు**

**జహీరాబాద్, మే 07( ప్రజా జ్యోతి న్యూస్):**
నియోజకవర్గం పట్టణ పరిధిలోని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైన బీఆర్ఎస్ (బిఆర్ ఎస్) పార్టీ అభ్యర్థులు వార్డ్ (1) వేణుగోపాల్, వార్డ్ (2)ఇంద్ర రెడ్డి, (3) వార్డ్ పురుషోత్తం రెడ్డి నివాసానికి చేరుకొని, పరామర్శించిన, శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు, అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పార్టీ అండగా ఉంటుందని వారిలో ధైర్యం నింపారు..ఎమ్మెల్యేతో పాటుగా మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం, శివకుమార్ స్వామి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**-రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ సి ఈ ఓ వాసం వెంకటేశ్వర్ రెడ్డి**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :సంగారెడ్డి, మే 07:--** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న త్వరలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా, వేగవంతంగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ సి ఈ ఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎస్ ఐ ఆర్ నమోదు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఈ ఆర్ ఓ . రాజేందర్, ఏడు మంది ఏ ఈ ఆర్ ఓలు, బిఎల్వో సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు సీఈఓ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 2025 ఓటరు జాబితాలోని అర్హులైన ప్రతి ఓటరును 2002 ఓటరు జాబితాతో అనుసంధానం చేసే ప్రక్రియను కచ్చితంగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో మ్యాపింగ్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండటం గమనించా మని , బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి వేగవంతంగా మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియలో రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్ల సహకారం తీసుకోవాలని, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఓటర్లలో త్వరలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు.మరణించిన, బహుళ నమోదులు ఉన్న, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, అలాగే వీవీఐపీ, వీఐపీ ఓటర్ల వివరాలను కూడా గుర్తించాలని సూచించారు.ప్రతి అర్హత గల ఓటరు తమ వివరాలను మ్యాపింగ్ చేయించుకునేలా సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని పేర్కొంటూ, సంబంధిత ఏ ఈ ఆర్ ఓ లు యాక్షన్ ప్లాన్ ప్రకారం రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేషంలో ఈఆర్వో, ఏఈఆర్వోలు, బీఎల్వో సూపర్వైజర్లు, బీఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అడిషనల్ కలెక్టర్ టి.ఎల్. సంగీత

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) టి.ఎల్. సంగీత గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవల అమలు తదితర అంశాలపై స్వల్పంగా చర్చించారు.



## ప్రమాదాల నివారణకు మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించాలి

**- విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్‌లకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :** సంగారెడ్డి, మే 07:జిల్లాలో పరిశ్రమలలో సంభవించే ప్రమాదాలు, వరదలు, అటవీ అగ్నిప్రమాదాలు తదితర విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్‌ల నిర్వహణపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఏ) ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాలు, అటవీ అగ్నిప్రమాదాల నియంత్రణ, విపత్తుల సమయంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు టి.ఎల్. సంగీత, పాండు, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి తదితరులతో కలిసి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్‌డిఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహల్ మాట్లాడుతూ, జిల్లాల్లో వరదలు, అటవీ అగ్నిప్రమాదాలు, పరిశ్రమలలో ప్రమాదాలు వంటి విపత్తులు సంభవించిన సమయంలో అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత అత్యంత అవసరమని తెలిపారు. ఈ నెల 18న రాష్ట్రవ్యాప్తంగా విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించనున్నట్లు వెల్లడిస్తూ, అందుకు సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే సమీక్షించాలని సూచించారు. విపత్తులు సంభవించినప్పుడు ప్రజలకు తక్షణ సహాయం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలు అందించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆ సమయంలో పాటించాల్సిన ప్రామాణిక విధానాలపై (ఎస్ఓపీ) స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ప్రతి శాఖలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల ప్రాంతాలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించేలా సమగ్ర మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అగ్నిమాపక శాఖ, పరిశ్రమల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, రవాణా శాఖ, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), మున్సిపల్ శాఖ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సీఐటియూ సమ్మె చేసి పిఎఫ్, ఇఎస్ఐ జమ చేసుకుని విజయం సాధించిన

**- జహీరాబాద్ మున్సిపల్ వర్కర్స్**

**- 4రోజుల సమ్మెతో 1కోటి 33లక్షల పై చిలుకు పిఎఫ్, ఇఎస్ఐ డబ్బులు జమచేసిన మున్సిపల్**

**- పోరాడిన కార్మికులకు అభినందనలు,పిఎఫ్, ఇఎస్ఐ, జమ చేసిన మున్సిపల్ కౌన్సిల్ కు, అధికారులకు ధన్యవాదాలు**

**- ఇఎస్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్**

**- స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకుని విధుల్లో చేరిన కార్మికులు**



**జహీరాబాద్, మే 07( ప్రజా జ్యోతి న్యూస్ ):** మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న పీఎఫ్ ఈఎస్ఐ సమస్య పరిష్కరించా లని జమచేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా సమ్మె నిర్వహించి విజయం సాధించడం జరిగింది. పెండింగ్లో ఉన్న పీఎఫ్ ఈఎస్ఐ ని సుమారు ఒక కోటి 33 లక్షల పైచిలుకు డబ్బులను మున్సిపల్ నుండి జమ చేసిన సందర్భంగా సమ్మెను విరమించి కార్మికులు విధుల్లో చేరిన చేరడం జరిగింది ఈ సందర్భంగా ఉదయం అటెండెన్స్ పాయింట్ వద్ద కార్మికులు మిఠాయిలు పంచుకునీ సంబరాలు నిర్వ హించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ కార్మికుల సమస్య లపై సిఐటియు నిరంతరం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందని ఆందోళన ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతా యని అందులో భాగంగానే ఈఎస్ఐ పిఎఫ్ జమ చేయాలని సమ్మె నిర్వహించడం జరిగిందని భవిష్యత్తులో ఇలా పెండింగ్ ఉండకుండా వెంట వెంటనే చెల్లించాలని కోరారు. పెండింగ్ పీఎఫ్ ఈఎస్ఐ జమ చేసిన మున్సిపల్ కౌన్సిల్ కు అధికారులకు సిఐటియు తరఫున ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని, ఐక్యంగా పోరాడిన కార్మికులకు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు లోనూ ఉద్యమాలు పోరాటాలు నిర్వహించా లని ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంజీవ్ మోహన్ యశోదమ్మ సిద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్

**కొల్చారం (ప్రజాజ్యోతి) మే 07:** అనారోగ్యం తో మృతి చెందిన సదాల సహాదేవ్ అంత్యక్రియలకు ఆర్థిక సహకారం వారి కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ గురువారం అందించారు. పోతం శెట్టి పల్లి గ్రామంలో సదాల సహదేవ్ మరణించ డంతో .,వారి అంత్యక్రియల కోసం 5000 వేల



రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# పోక్సో, అత్యాచార కేసులలో మహిళలు, బాలికల భద్రతకు "భరోసా" పెద్దపీట

**-భరోసా సెంటర్, సిబ్బంది సేవలు అభినందనీయం: జిల్లా ఎస్పీ**

**-భరోసా 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా భరోసా కేంద్రంలో నిర్వహించిన**

**-వేడుకలకు హాజరైన జిల్లా -ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :** భరోసా 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., అదనపు ఎస్పీ శ్రీ చైతన్య రెడ్డి, ఐపీఎస్. హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాల నేపథ్యంలో వర్మ కమిటీ సిఫార్సుల ఆధారంగా, నిర్భయ ఘటన అనంతరం పోక్సో, అత్యాచార కేసులలో బాధిత మహిళలకు అన్ని రకాల సేవలను ఒకే వేదికపై అందించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా 2016 మే 7వ తేదీన ఆనాటి ఉమెన్ సేఫ్టీ వింగ్ డైరెక్టర్ స్వాతి లక్రా, ఐపీఎస్. గారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో భరోసా కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.గత 10 సంవత్సరాలుగా పోక్సో, అత్యాచార కేసులలో బాధిత మహిళలు, బాలికల భద్రతకు పెద్దపీట వేస్తూ, ఫిర్యాదు నమోదు నుండి న్యాయస్థానంలో తుది తీర్పు వెలువడే వరకు మెడికో-లీగల్ సేవలు సహా అన్ని రకాల సేవలను ఒకే గొడుగు కింద అందిస్తూ, బాధిత మహిళల, ప్రజల మన్ననలు పొందుతూ తెలంగాణ భరోసా సేవలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఎస్పీ పేర్కొన్నారు.ప్రస్తుత ఉమెన్ సేఫ్టీ వింగ్ డైరెక్టర్ చారుసిన్హా ఐపిఎస్ ఆధ్వర్యంలో భరోసా సెంటర్‌లో శిక్షణ పొందిన సిబ్బంది బాధిత మహిళలను అక్కున చేర్చుకొని వారిలో ధైర్యాన్ని నింపుతూ, సమస్యలతో వచ్చిన వారికి నిష్ణాతులైన భరోసా సిబ్బందిచే కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు మెడికల్, లీగల్, కాంపెన్సేషన్ తదితర సేవలను ఒకే వేదికపై అందిస్తూ, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా సేవలందిస్తున్నారని సిబ్బంది సేవలను కొనియాడారు. అనంతరం అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. పోక్సో, అత్యాచార కేసులలో బాధితులు ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదని, చిన్న సమాచారం అందిన వెంటనే భరోసా సెంటర్ సిబ్బంది మీ చెంతకు చేరుకుని అన్ని రకాల సేవలను అందిస్తారని తెలిపారు. పోక్సో,




మహిళలపై నేరాలను నియంత్రించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మీకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేయాలని, న్యాయస్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరాలకు పాల్పడేందుకు వెనకడుగు వేస్తారని అన్నారు.

**సంగారెడ్డి జిల్లా భరోసా సేవలు:**

- పోక్సో కేసులు - 688
- అత్యాచార కేసులు - 85
- కిడ్నాప్ కేసులు -162
- మొత్తం కేసులు - 935
- నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు - 175
- హోమ్ విజిట్స్ -249
- వైద్య పరీక్షలు - 531
- మిషన్ వాత్సల్య స్కాలర్‌షిప్ ద్వారా 24 మంది లబ్ధిదారులకు రూ. 6,40,000/- అందజేయడం జరిగింది.
- పరిహారం పొందిన మొత్తం బాధితులు - 468 మంది
- మొత్తం పరిహారం- రూ. 1,83,42,500/-

ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యయ్య గౌడ్, టౌన్ ఇన్స్పెక్టర్ రాము నాయుడు, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ పూలబాయ్, భరోసా కోఆర్డినేటర్ దేవలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యుల పదవి కాలం కొనసాగింపు

**అల్లాదుర్గం మే 07 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం.. మండల ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు, డైరెక్టర్లు, పదవి కాలం పొడిగించడంతో గురువారం పి ఏ సి ఎస్ కార్యాలయంలో వారు బాధ్యతలు తీసుకున్నారు. 2025 సంవత్సరం కొనసాగిన పాలకవర్గాన్ని తిరిగి బాధ్యతలు అప్పజెప్పాలని హైకోర్టు ఆదేశాలతో జిల్లా అధికారుల సూచనలతో వారు బాధ్యతలు చేపట్టారు. ఈ



కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, డైరెక్టర్ లు గంగాలి నీల, పుండరీకం, పరిత నాయక్, చెన్నప్ప, ఇప్ప లక్ష్మయ్య, రమేష్, సొసైటీ సీఈఓ శివ గౌడ్, సభ్యులు నాగయ్య, సాయిబాబా, బిఆర్ఎస్ నాయకులు కృష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.

## గూడూరు శ్రీగురుపీఠంలో విశేష పూజలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 07:** మండలంలోని గూడూరు శ్రీగురుపీఠం మరో ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందుతోంది.గురువారం శ్రీదత్తాత్రేయ మహాస్వామి,శ్రీ షిరిడి సాయినాథునికి విశేష పూజలు నిర్వహించారు.ఉదయం సాయిబాబా అభిషేకం,విష్ణు సహస్రనామపారాయణంనిర్వహించగా,అనంతరంసాయినాథుని కి అభిషేకం,అష్టోత్తర అర్చనలు ఘనంగా జరిగాయి.ఈ పూజా కార్యక్రమాలు గురుపీఠం ప్రధాన అర్చకులు శాస్త్రుల నటరాజ్ శర్మ,శాస్త్రుల హర్ష శర్మ ఆధ్వర్యంలో కన్నుల పండుగలా నిర్వహించారు.షోడోపచార పూజ ప్రారంభంలో ట్రస్ట్ సభ్యులు,దాతల పేర్లతో గోత్రనామాలతో సంకల్ప పూజ చేశారు.అనంతరం శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయత గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో ప్రత్యేక పూజలు,మంగళహారతి సమర్పించారు.మధ్యాహ్నం 12 గంటలకు సాయిబాబా మధ్యాహ్న హారతి,సాయంత్రం 6



గంటలకు దూప్ హారతి,రాత్రి 8:30 గంటలకు షేజ్ హారతి నిర్వహించారు.భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు ప్రతిరోజూ భజన కీర్తనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు గురుపీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగోని సూర్యకుమార్ గౌడ్,జిన్నారం స్వరాజ్యలక్ష్మిశ్రీనివాస్ గౌడ్,రాజ్యం బిక్షపతి యాదవ్,కొంతాన్‌పల్లి సత్యనారాయణ గౌడ్,విశ్వశ్రీ లా ఛాంబర్స్ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## యాంత్రీకరణతోనే సాగు లాభదాయకం

**- వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** ఆధునిక యంత్రాలతో సాగు చేసినప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని ఏడీఏ సంధ్యారాణి అన్నారు. గురువారం నర్సాపూర్ రైతు వేదికలో నిర్వహించిన 'రైతు వారోత్సవాల'లో ఆమె పాల్గొని మాట్లాడారు.. గత ఏడాది మండలంలో 104 మంది రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు అందించామని, రైతులందరూ గుర్తింపు కార్డులు పొందాలని సూచించారు. సాగులో డ్రోన్ల వినియోగం గురించి రైతులకు వివరించారు. విద్యుత్ శాఖ ఏడీ రమణారెడ్డి మాట్లాడుతూ.. 'పీఎం కుసుం' పథకం ద్వారా వ్యవసాయ క్షేత్రాల్లో సౌర విద్యుత్ కేంద్రాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారిని దీపిక, రమణమూర్తి, వ్యవసాయ విస్తరణ అధికారులు మోహన్, తేజస్విని దుర్గాప్రసాద్, మరియు రైతుల పాల్గొన్నారు.

## గంజాయి రవాణాపై గట్టి నిఘా

**- ఎక్సైజ్ సీఐ గోపాల్ నాయక్**






**అల్లాదుర్గం మే 07 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం.. గంజాయి నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్( డిటిఎఫ్) సీఐ గోపాల్ నాయక్ తెలిపారు. అల్లాదుర్గం మండల పరిధిలోని ఐబి చౌరస్తా లో గురువారం జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ నిర్వహించారు. సందర్భంగా గంజాయి, డ్రగ్స్ పై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిగా చేపడుతుందని, గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సాంకేతికత సాయంతో గంజాయి సాగు ధ్వంసం చేస్తున్నామని, గంజాయి సాగు చేసిన రవాణా చేసిన చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.

## చైర్మన్ లుగా బాధ్యతలు చేపట్టిన అరిగే రమేష్, నాగురి మనోహర్



**కొల్చారం (ప్రజాజ్యోతి) మే 07 :** కొల్చారం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గా నాగురి మనోహర్ ని ప్రభుత్వం తిరిగి కొనసాగిస్తున్న సందర్భంగా ఆయనను మిత్రబృందం సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం సభ్యులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో రద్దు చేసిన సొసైటీలను కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం తిరిగి అధికారాలు అప్పగించడంతో సొసైటీ చైర్మన్ అరిగే రమేష్ తో పాటు పాలకవర్గం సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.కాగా మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు రవితేజ రెడ్డి వారిని శాలువా లతో సన్మానించారు. రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని, రైతులు పండించిన ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులురాష్ట్ర ప్రభుత్వంకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ సర్పంచ్ ఆంజనేయులు,మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి, పుర్రె ప్రభాకర్,ఉప సర్పంచ్ ఆరే రవీందర్, జూలకంటి సంఘమేశ్వర్, రాజిరెడ్డి, చెన్నయ్య, సంజీవ్ రావు, నజీర్, సిద్దిరాములు, రాయగిరి, రాములు తదితరులు ఉన్నారు.

# కలెక్టరేట్ అధికారులు గైర్హాజరు

**-సమాచార కమీషన్ ఆదేశాలు భే ఖాతర్**

**పైన్ తో పాటు -షోకాజ్ నోటీసులు జారీ చేయనున్న కమీషన్**

**-పొంతన లేని తప్పుడు సమాచారం ఇచ్చిన ఎక్సైజ్ ఎస్సై యం.ఎ.జమీల్**

**జగిత్యాల**

హైద్రాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ లో గురువారం జరిగిన కేసుల విచారణకు జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు గైర్హాజరయ్యారు. రాష్ట్ర సమాచార కమీషన్ ఆదేశాలను సైతం మన జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు భే ఖాతర్ చేశారని సీనియర్ ఆర్టీఐ కార్యకర్త చుక్క గంగారెడ్డి ఆరోపించారు.
గత కొన్ని ఏండ్లుగా సమాచారం ఇవ్వకుండా తప్పించుకుంటున్న జిల్లా కలెక్టరేట్ అధికారులు ఏకంగా సమాచార కమీషన్ ముందు కూడా హాజరు కాకపోవడం శోషనీయం అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సంబందించిన నాలుగు కేసులపై విచారణ జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారుల తీరుపై ఆగ్రహించిన సమాచార కమీషన్ బాధ్యులపై పారితోషికం వసూలు చేయడం గానీ, చట్టపరమైన చర్యలకై షోకాజ్ నోటీసులు జారీ చేయడం గానీ జరుగుతుందని చుక్క గంగారెడ్డి వెల్లడించారు. మరో కేసులో ప్రోహిబిషన్ , ఎక్సైజ్ శాఖ ఎస్సై యం.ఎ. జమీల్ సమాచార కమీషన్ ముందు హాజరయ్యారు.బుగ్గారం మండలం గోపులాపూర్ వైన్స్ దోపిడీ పై ఎస్సైయం.ఎ జమీల్ పొంతన లేని, అసంపూర్తి సమాచారం అందజేశారని చుక్క గంగారెడ్డి ఆరోపించారు. ఇట్టి విషయంపై మరోసారి తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ కు, జిల్లా కలెక్టర్ కు, ఎక్సైజ్ ఉన్నతాధికారులకు పిర్యాదు చేయనున్నట్లు చుక్క గంగారెడ్డి తెలిపారు.

# కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి

**-గంగుల కమలాకర్ కార్యాలయంపై దాడి ఘటన**

**-13 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు**

**-ఎమ్మెల్యే కార్యాలయం ఇన్‌చార్జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు**

**కరీంనగర్**

నగరంలోని స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు గంగుల కమలాకర్ కార్యాలయంపై దాడి ఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యే కార్యాలయం ఇన్‌చార్జి రాజు ఫిర్యాదు మేరకు ఈ దాడికి పాల్పడినట్లు భావిస్తున్న 13 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్ 189, 191(3), 329(4), 324(4), 292, 351(2) ఆర్/డబ్ల్యూ 190 సహా పీడీ యాక్ట్ కింద పోలీసులు కేసు పెట్టారు. గురువారం కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, స్థానిక లోక్‌సభ సభ్యుడు బండి సంజయ్‌పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో స్థానిక బీజేపీ కేడర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. గంగుల కార్యాలయానికి చేరుకుని పాడి కౌశిక్ రెడ్డిపై దాడికి యత్నించారు. ఆయన కారుతోపాటు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కార్యాలయంలోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. ఇంతలో పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఈ నేపథ్యంలో గంగుల కమలాకర్ కార్యాలయం మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించిన.. 13 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.ు

# దగ్ధమైన ఈతవనాన్ని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**కరీంనగర్**



ఇటీవల జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబర్పేట గ్రామంలో ప్రమాదవశాత్తు తాటి చెట్లు ఈత చెట్లు నిప్పు అంటుకొని దగ్దం అవగా గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం వారినిఘటనకుసంబంధించివివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇలాంటి ఘటనలో జరగడం బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు. బోర్ మోటర్, పైపు లైన్ శాంక్షన్ చేశారు..

# శ్రమను తగ్గించుకోండి -పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

**-రైతు నిజాయితీ పరుడు, నిస్వార్థ సేవకుడు-నూతన టెక్నాలజీ ని అందిపుచ్చుకోవాలి**

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**





**కొల్చారం (ప్రజాజ్యోతి) మే 07:**
వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అంది పుచ్చుకో వాలని జిల్లాఅదనపు కలెక్టర్ నగేష్ రైతులకు సూచించారు.గురువారం కొల్చారం మండలం పోతం శెట్టిపల్లిలో జరిగిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతు వారముసమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. మన దేశం వ్యవసాయ ఆధారిత దేశమని, రైతులు వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అంది పుచ్చుకోవాలని పిలునిచ్చారు. నూతన వంగడాలు, పనిముట్లు,యంత్రాలను ఉపయోగించి పంటల ఉత్పత్తి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ చారి ,డిఈ ఆపరేషన్ రామేశ్వర్ , ఏడిఏ పుణ్యవతి , ఏఓ శ్వేత, ఏఈఓ స్రవంతి, సర్పంచ్ లు దయాకర్ గౌడ్, స్వామి, కిష్టయ్య,శేఖర్ రెడ్డి, మహేష్, ఉప సర్పంచ్ లు రాజగౌడ్, రాం శశిధర్ గౌడ్, అరే రవీందర్ , బానుప్రకాష్ రెడ్డి , చిట్యాల యాదయ్య, వెంకట్ రెడ్డి,రంగారెడ్డి, సీఈఓ కృష్ణ,చిన్నారపు ప్రభాకర్, రూప్ల, తదితర అధికారులు పాల్గొన్నారు.



# నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (చీూవీ) అమలుపై రౌండ్ టేబుల్ సమావేశం

**- జికేఎస్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు వుడెమ్ దేవరాజ్ యాదవ్లిలి**

**-కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (చీూవీ) పథకం అమలు**



**ప్రజా జ్యోతి రామయంపేట్ మే 7:**
గొర్రెల కాపరుల సంక్షేమమే ధ్యేయంగా హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం (+ఖూూ) మెదక్ జిల్లా అధ్యక్షులు వుడెమ్ దేవరాజ్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గొర్రెల కాపరుల అభివృద్ధికి తోడ్పడే ఈ పథకంపై సమగ్రంగా చర్చించి, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.ఈనెల 8న శుక్రవారం నాడు ఉదయం 10:00 గంటలకు హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో ఉన్న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, ప్రధాన కార్యదర్శి తిరుపతి యాదవ్ తో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు హాజరై ప్రసంగించనున్నారు. ప్రధానంగా చీూవీ పథకం అమలు తీరు, గొర్రెల కాపరుల సంక్షేమం మరియు అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలతో పాటు వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కార మార్గాలపై ఈ సమావేశంలో లోతుగా చర్చించనున్నారు. గొర్రెల8 కాపరుల సంక్షేమమే లక్ష్యంగా జరుగుతున్న ఈ మేధోమధన కార్యక్రమానికి ప్రతినిధులు, సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వుడెమ్ దేవరాజ్ యాదవ్ కోరారు.

# పీఎం కుసుం పథకం ఎవరిది పీఎం ఫోటో పెట్టరా

**–అధికారుల , ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీ ఎంపీటీసీ రంగు రంగు భాస్కరాచారి... సమావేశం బహిష్కరణ**




**కరీంనగర్**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారము ప్రోగ్రాంలో భాగంగా గురువారం రోజున గంగిపల్లి గ్రామంలో ధన లక్ష్మి దాన్య విత్తన రైతు పరస్పర సహకార పరిమిత సంఘం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానిక మాజీ ఎంపిటిసి రంగు భాస్కరాచారి అధికారుల తీరుపై మండిపడ్డారు. వ్యవసాయ క్షేత్రాలు., సౌర విద్యుత్ కేంద్రాలు (పీఎం కుసుం పథకం) అంశంపై సమావేశం చేపట్టినప్పుడు , ఆ పథకాన్ని ప్రవేశపెట్టింది ఎవరు..? ఆ పథకం ద్వారా నిధులు అందిస్తుంది ఎవరు..? అనే విషయంపై అధికారులకు అవగాహన లేదా? అని రంగు భాస్కరాచారి ప్రశ్నించారు. పూర్తిస్థాయి కేంద్ర ప్రభుత్వ నిధులతో పీఎం కుసుం పథకం అమలవుతుందని, అలాంటప్పుడు కనీసం దేశ ప్రధాని ఫోటో పెట్టక పోవడం అధికారులకు తగదన్నారు. పీఎం కుసుం పథకం ద్వారా పూర్తిస్థాయి కేంద్ర ప్రభుత్వ నిధులతో రైతులకు సోలార్ పంపుసెట్లు సబ్సిడీతో అందిస్తుందని ఆయన తెలిపారు. అలాంటి గొప్పనైన పథకం అమలు చేయడానికి , విధివిధానాలు తెలియజేయడానికి సమావేశం ఏర్పాటు చేసినప్పుడు , ఆ పథకాన్ని ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం, పీఎం నరేంద్ర గురించి చెప్పకపోవడం, ప్రోగ్రాం బ్యానర్లో పీఎం ఫోటో పెట్టకపోవడం భావ్యం కాదన్నారు.

# కలెక్టరేట్ అధికారులు గైర్హాజరు

**-సమాచార కమీషన్ ఆదేశాలు భే ఖాతర్**

**పైన్ తో పాటు -షోకాజ్ నోటీసులు జారీ చేయనున్న కమీషన్**

**-పొంతన లేని తప్పుడు సమాచారం ఇచ్చిన ఎక్సైజ్ ఎస్సై యం.ఎ.జమీల్**

**జగిత్యాల**

హైద్రాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ లో గురువారం జరిగిన కేసుల విచారణకు జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు గైర్హాజరయ్యారు. రాష్ట్ర సమాచార కమీషన్ ఆదేశాలను సైతం మన జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు భే ఖాతర్ చేశారని సీనియర్ ఆర్టీఐ కార్యకర్త చుక్క గంగారెడ్డి ఆరోపించారు.

గత కొన్ని ఏండ్లుగా సమాచారం ఇవ్వకుండా తప్పించుకుంటున్న జిల్లా కలెక్టరేట్ అధికారులు ఏకంగా సమాచార కమీషన్ ముందు కూడా హాజరు కాకపోవడం శోషనీయం అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సంబందించిన నాలుగు కేసులపై విచారణ జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారుల తీరుపై ఆగ్రహించిన సమాచార కమీషన్ బాధ్యులపై పారితోషికం వసూలు చేయడం గానీ, చట్టపరమైన చర్యలకై షోకాజ్ నోటీసులు జారీ చేయడం గానీ జరుగుతుందని చుక్క గంగారెడ్డి వెల్లడించారు. మరో కేసులో ప్రోహిబిషన్ , ఎక్సైజ్ శాఖ ఎస్సై యం.ఎ. జమీల్ సమాచార కమీషన్ ముందు హాజరయ్యారు.బుగ్గారం మండలం గోపులాపూర్ వైన్స్ దోపిడీ పై ఎస్సైయం.ఎ జమీల్ పొంతన లేని, అసంపూర్తి సమాచారం అందజేశారని చుక్క గంగారెడ్డి ఆరోపించారు. ఇట్టి విషయంపై మరోసారి తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ కు, జిల్లా కలెక్టర్ కు, ఎక్సైజ్ ఉన్నతాధికారులకు పిర్యాదు చేయనున్నట్లు చుక్క గంగారెడ్డి తెలిపారు.

# కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి

**-గంగుల కమలాకర్ కార్యాలయంపై దాడి ఘటన**

**-13 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు**

**-ఎమ్మెల్యే కార్యాలయం ఇన్‌చార్జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు**

**కరీంనగర్**

నగరంలోని స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు గంగుల కమలాకర్ కార్యాలయంపై దాడి ఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యే కార్యాలయం ఇన్‌చార్జి రాజు ఫిర్యాదు మేరకు ఈ దాడికి పాల్పడినట్లు భావిస్తున్న 13 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్ 189, 191(3), 329(4), 324(4), 292, 351(2) ఆర్/డబ్ల్యూ 190 సహా పీడీ యాక్ట్ కింద పోలీసులు కేసు పెట్టారు. గురువారం కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, స్థానిక లోక్‌సభ సభ్యుడు బండి సంజయ్‌పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో స్థానిక బీజేపీ కేడర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. గంగుల కార్యాలయానికి చేరుకుని పాడి కౌశిక్ రెడ్డిపై దాడికి యత్నించారు. ఆయన కారుతోపాటు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కార్యాలయంలోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. ఇంతలో పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఈ నేపథ్యంలో గంగుల కమలాకర్ కార్యాలయం మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించిన.. 13 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.ు

# దగ్ధమైన ఈతవనాన్ని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**కరీంనగర్**



ఇటీవల జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబర్పేట గ్రామంలో ప్రమాదవశాత్తు తాటి చెట్లు ఈత చెట్లు నిప్పు అంటుకొని దగ్ధం అవగా గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం వారినిఘటనకుసంబంధించివివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇలాంటి ఘటనలో జరగడం బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు. బోర్ మోటర్, పైపు లైన్ శాంక్షన్ చేశారు..

**కేసులు పెడతామంటూ బెదిరింపులకు దిగి వసూళ్లకు పాల్పడుతున్న**

# సిఐ,ఎస్ఐల అవినీతిపై విచారణ జరపాలి

**సంగారెడ్డి డి.ఎస్.పి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు**

**కాంగ్రెస్ లో ఉంటూ రాజకీయ వ్యభిచారం చేస్తున్న నరసింహారెడ్డి**

**తోగర్పల్లిలో నరసింహారెడ్డి ఆటలు సాగనివ్వం**

**కాంగ్రెస్ నేత వైసిపి మాజీ జిల్లా అధ్యక్షుడు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి**




**కొండాపూర్ ప్రజా జ్యోతి**

సమాజాన్ని సక్రమంగా నడిపించాల్సిన పోలీసులే భక్షకబటులుగా మారి పేద ప్రజల నుండి లంచాలను తీసుకుంటూ తప్పుడు కేసులను బనాయించడంలో కొండాపూర్ సిఐ,ఎస్ఐలు ఆరితేరారని కాంగ్రెస్ నాయకుడు వైసీపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం కొండాపూర్ మండల పరిధిలోని తొగరుపల్లి లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సంగారెడ్డి డి.ఎస్.పి కొండాపూర్ సిఐఎస్ఐ లపై రాష్ట్ర డిజిపి ఏసీబీ అధికారులు విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నేత నరసింహారెడ్డికి ప్రైవేట్ సైన్యంగా కొండాపూర్ పోలీసులు పని చేస్తున్నారని ఆయన ఆరోపించారు. షుగర్ పల్లి గ్రామ శివారులో ఏర్పాటుచేసే కంపెనీలో తన సతీమణి మౌనిక శ్రీధర్ రెడ్డి పదవిలో ఉన్నప్పుడు పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసి అన్ని కుల సంఘాలకు మతాలకు దేవాలయాలు నిర్మించేందుకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించామన్నారు. పల్లె ప్రకృతి వన మొక్కలను ధ్వంసం చేసి కంపెనీ నిర్మిస్తున్నారని కంపెనీ అధికారులపై తాను అలా ఎందుకు చేశారని ప్రశ్నిస్తే తనపై కొండాపూర్ సిఐ పోలీసులు దురుసుగా ప్రవర్తించి పీడి యాక్ట్ పెట్టి జైల్లో పెడతామని భయాందోళన గురిచేసారన్నారు. 90 తప్పుడు కేసులు పెడతామని హెచ్చరించా శరణు కంపెనీ మేనేజ్మెంట్ నీపై ఫిర్యాదు చేసిన నీ నీవు వెంటనే పోలీస్ స్టేషన్కు రావాలని కొండాపూర్ ఎస్సై పదే పదే ఫోన్ చేస్తూ తనను భయాందోళన గురిచేసిందని చెప్పారు. పోలీస్ స్టేషన్కు వెళ్లిన తర్వాత తనను బెదిరింపులకు గురిచేసి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నేలపై కూర్చోబెట్టారని తన బట్టల గురించి తన సతీమణి గురించి చెప్పాలని అసభ్య పదాల జాలంతో సీఐ సుమన్ కుమార్ దూషించారని చెప్పారు. కొండాపూర్ కాంగ్రెస్ నేత నరసింహారెడ్డి తొగడపల్లిలో రాజకీయం చేస్తామంటే ఊరుకునేది లేదని నూతన కంపెనీలో తొగర్పల్లి గ్రామస్థులకు చెందిన ట్రాక్టర్ వాహనాలకు జెసిబి లకు లోకల్ కార్మికులకు పని కల్పించాలని స్థానికేతరు లకు దళారులు చెప్పినట్టు ఇతరులకు పని కల్పిస్తే తాము సహించబోమన్నారు. కొండాపూర్ సిఐ సుమన్ కుమార్ కు దమ్ముంటే తనపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని సీఐ ఎస్ఐలు చేస్తున్న అవినీతి అక్రమాలపై డీజీపీ, ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశానన్నారు. మన్నాన్పల్లి గ్రామ గేట్ సమీపంలో ఏఎస్ఐ కానిస్టేబుల్ పై తాగిన మైకంలో గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దాడి చేస్తే వారిపై కేసు నమోదు చేసి స్టేషన్ బెయిల్ కొరకు పది లక్షల రూపాయలు తీసుకున్నారని చెప్పారు. తొగరపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పొలం విషయంలో గొడవ జరిగితే కత్తి తీసుకొని దాడి చేస్తే వారిపై కేసు బుక్ చేయకుండా డబ్బులు తీసుకుని కాంప్రమైజ్ చేయించారని చెప్పారు. మల్కాపూర్ చౌరస్తాలో కొండాపూర్ మండలంలో పలుచోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ పేరు ప్రఖ్యాతలు గల వారిని జైల్లో పెడతామని బెదిరిస్తూ ఎస్సై డబ్బులు లాగుతుందన్నారు. సంగారెడ్డి డిఎస్పి అవినీతిపై సైతం జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరపాలని తన ఆరోపణలు తప్పుడైతే తనపై కేసు నమోదు చేయుచున్నారు. కొండాపూర్ ఎస్సై భర్త ను సైతం వస్తువులకు తెంపుతుందని కొండాపూర్ ఎస్సై నిర్మిస్తున్న ఇంటిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.కొండాపూర్ పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నేత నరసింహారెడ్డికి ప్రైవేట్ సైన్యంగా కొండాపూర్ లో పోలీసుల పనితీరు ఉందని ఇది ప్రజలకు కొండాపూర్ మండలం శాంతిభద్రతలకు భంగం కలిగిస్తుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో వాహనదారులను బెదిరింపులకు గురి చేస్తున్నారని పోలీస్ స్టేషన్లో పంచాయతీలకు సెటిల్మెంట్ లకు అడ్డాగా పోలీస్ అధికారులు తయారు చేశారని ఆరోపించారు. కొండాపూర్ పోలీసుల అవినీతి అక్రమాలు సివిల్ సెటిల్మెంట్ లపై పై డీజీపీ,సంగారెడ్డి జిల్లా ఎస్పీ, ఏసీబీ దృష్టి సారించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాను తప్పుడుగా ఆరోపణలు చేస్తే తనపై కూడా చర్యలు తీసుకోవచ్చు అన్నారు. రాజకీయ విచారం చేసే నరసింహారెడ్డి తో సెటిల్మెంట్ చేసుకోవాలని కొండాపూర్ పోలీసులు చెప్పడం దారుణంగా ఉందన్నారు. రాజకీయ విచారి నరసింహారెడ్డి రాత్రి టిఆర్ఎస్ పార్టీ నాయకులతో విందులు చేసుకుంటూ కొండాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు పార్టీ కోసం కష్టపడిన వారిని నష్టం చేస్తున్నారని ఆరోపించారు. గంజాయి, డ్రగ్స్ వ్యాపారాలు చేసే వారితో ఎస్ఐ, సిఐలు సంబంధాలు పెట్టుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మల్లేశం, పాపి రాజ్, పోచయ్య, వరుణ్ కుమార్, సంతోష్, కిరణ్, బాలు, రాములు, ఫరీద్,జాంగిర్, ఫకీర్, భవాని శంకర్, డేవిడ్ పాల్గొన్నారు.

**కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి వివరణ**

**ఎస్సై తాసిల్దార్ పై బూతు మాటలు.**

**శ్రీధర్ రెడ్డి పై ఐదు కేసులు ఉన్నాయి**



తోగర్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ భర్త గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి పత్రికా సమావేశం ఏర్పాటు చేసిన కొండాపూర్ పోలీసులపై నిరాధారమైన ఆరోపణలు సరికావని కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తోగర్ పల్లి లోని పనులు జరుగుతున్న కంపెనీ పై గొడవకు దిగి సిబ్బందిపై బూతు మాటలు తిట్టడంతో ఈ విషయం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఈ విషయంలో శ్రీధర్ రెడ్డిని పోలీస్ స్టేషన్కు రమ్మని అన్నారు. విచారణలో శ్రీధర్ రెడ్డి కంపెనీ వారిని తిట్టడం నిజమే అని నిరూపణ జరగడంతో కొండాపూర్ ఎస్సై కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఇంతకుముందే శ్రీధర్ రెడ్డి పై నాలుగు కేసులు ఉన్నాయని తేలడంతో అందులో కొండాపూర్ లో నాలుగు కేసులు సదాశివపేటలో ఒక కేసు మొత్తం ఐదు కేసులు ఉన్నాయని మండల తాసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసామన్నారు. ఇందులో ఒకటి కిడ్నాప్ కేసు, భూమి పంచాయతీ కేసు, డబ్బుల కోసం బెదిరించే కేసు, ఇసుక దొంగతనం కేసు,కంపెనీ వారిపై బెదిరించడం కేసు, ఇసుక దొంగతనం కేసు నమొదయ్ ఉన్నాయని అన్నారు. కొండాపూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారందరికీ ఇలాగ విచారణ జరుగుతుందో అలాగే వారికి కూడా కుర్చీ వేసి విచారణ చేయడం జరిగిందని అన్నారు. దానితోపాటు అతని స్నేహితులు కూడా పోలీస్ స్టేషన్లో వచ్చి కూర్చున్నారని తెలిపారు. ఎస్సై,తాసిల్దారును బూతు మాటలు తిట్టడంతో మీరందరూ కంపెనీకి అవినీతికి సపోర్ట్ చేస్తున్నారని చెప్పడంతో మహిళా ఎస్సై పై ఇలా మాట్లాడడంతో సీఐ సుమన్ కుమార్ని ఎస్సై సోమేశ్వరి పిలవడంతో అతనిపై ఉన్న కేసులు చూసి పోలీస్ స్టేషన్లో సెల్ఫోన్ తీసుకొని కింద కూర్చోబెట్టడం జరిగిందని అన్నారు. మనసంపల్లి ల్యాండ్ ఇష్యూలో కానిస్టేబుల్ పై దాడి ఎక్కడ జరగలేదు. కానిస్టేబుల్ లపై కేవలం వాగ్వాదమే జరిగిందన్నారు అందులో ఎవర్ని కొట్టడం గాని తిట్టడం గాని జరగలేదని అన్నారు. కానిస్టేబుల్ పై దాడి చేసిన వారిని కేసు నమోదు చేసి కోర్టు ముందు హాజరు పరిచయమన్నారు. కానిస్టేబుల్ లపై వాగ్వాదం చేసిన వారిపై కోర్టు జరిమానా విధించారని అన్నారు. ఈ కేసులో 10 లక్షలు తీసుకున్నట్లు నిరూపిస్తే నా జాబుకు రిజైన్ చేస్తా అని ఎస్ఐ తెలిపారు. కొండాపూర్ వైన్స్ లో ఎలాంటి మామూళ్లు వసూలు చేయలేమని వసూలు చేసినట్లు నిరూపణ చేస్తే దేనికైనా సిద్ధమని కొండాపూర్ ఎస్సై అన్నారు.